www.digital.keratam.in










# జోడోయాత్రలో జోరుగా..

## రాహుల్ గాంధీతో కలిసి 375 కిలోమీటర్లు నడిచిన నాగా సీతారాములు

- తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు విశేష స్పందన
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- భారత్ జోడో యాత్రలో పాదయాత్ర చేస్తూ కృష్ణ ప్రసాద్ మృతి
- సంతాపం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...

**శామ్, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

యావత్ దేశంలోని వివిధ రాష్ట్రాలను కలుపుతూ... దేశంలోని సమస్యలను ఎత్తిచూపుతూ రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రలో టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు జోరుగా పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కర్ణాటక సరిహద్దు మక్తల్ నుండి మహారాష్ట్రలోని చత్రపతి శివాజీ ఆలయం వరకు రాహుల్ గాంధీతో 375 కిలోమీటర్లు టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు. నడిచారు. తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడోయాత్ర ముగించుకుని మహారాష్ట్రలోని డెగ్లూరు వద్ద ప్రవేశించిన సందర్భంలో సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్కతో కలిసి టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు నడిచారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ జిల్లా అధ్యక్షులు తుమ్మా.రాంబాబు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా తదితరులు పాల్గొన్నారు.

### భారత్ జోడో యాత్రలో పాదయాత్ర చేస్తూ కృష్ణ ప్రసాద్ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు...

రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేస్తున్న పాదయాత్ర ప్రస్తుతం మహరాష్టలో కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జై రాంరమేష్‌తో కలిసి నడుస్తున్న కృష్ణ ప్రసాద్ కుప్పకూలి పడపోయి అకాల మరణం చెందారు. వారి పార్ధీవ దేహానికి రాహుల్ గాంధీ ఘనంగా నివాళు అర్పించారు. ఆయన మృతి పట్ల టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సంతాపం వ్యక్తం చేశారు.